క్లుప్తంగా

దాతల సేవలు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పోస్ట్‌మాస్టర్ యాదగిరి

భానుపురి (సూర్యాపేట) : ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుకు దాతలు సహకరించడం అభినందనీయమని జిల్లా హెడ్ పోస్ట్‌మాస్టర్ బి.యాదగిరి అన్నారు. గురువారం పట్టణంలోని హెడ్ పోస్ట్‌ఆఫీసు వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలంలో తమ పోస్ట్ ఆఫీసుకు వచ్చే ప్రజలతో పాటు పింఛన్లు తీసుకునే వృద్ధులు, దివ్యాంగులకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు ఏసుదాస్, పోస్టల్ సిబ్బంది, ఆటోయూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీపై సన్నాహక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి అనసూయ

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం రెండో విడత గొర్రెల పంపిణీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి అనసూయ మాట్లాడుతూ.. లబ్ధిదారులందరికీ గొర్రెలు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, పశు వైద్యాధికారిని రజిత, ఏపీఓ లక్ష్మి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ. 20వేల పరిహారం చెల్లించాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో అకాల వర్షం, ఈదురుగాలులతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.20వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని రామన్నగూడెం, అర్వపల్లి తదితర గ్రామాల్లో ఈదురుగాలులు, వర్షానికి దెబ్బతిన్న వరి, మామిడి తోటలను పరిశీలించారు. మామిడి, నిమ్మ, మిరప తోటలకు ఈదురుగాలితో తీవ్ర నష్టం ఏర్పడిందన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిపోసుకున్న ధాన్యం తడిసి ముద్దయ్యిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి



నాయబ్ తహసీల్దార్ కంట్లమయ్యకు వినతిపత్రం అందజేస్తున్న నర్సయ్య

అర్వపల్లి : మండల కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా మెయిన్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహాన్ని తాత్కాలికంగా తొలగించి తహసీల్దార్ కార్యాలయంలో ఉంచారని, రోడ్డు విస్తరణ పనులు పూర్తయినందున తిరిగి ఆ విగ్రహాన్ని స్థానిక వై జంక్షన్‌లో ఏర్పాటు చేయాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు మచ్చ నర్సయ్య గురువారం తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ కంట్లమయ్యకు వినతిపత్రం అందజేశారు. నర్సయ్య మాట్లాడుతూ.. వెంటనే వై జంక్షన్‌లో ఈనెల 14వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

పెన్‌పహాడ్ : మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరికోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

విరాళం అందజేత

తుంగతుర్తి : మండల పరిధిలోని గాజులగూడెంలో నూతనంగా నిర్మించే ఆంజనేయస్వామి, ముత్యాల ఆలయాల నిర్మాణం కోసం రైతు సేవా సహకారం సంఘం సీఈఓ వెంకటేశ్వర్లు తన భార్య పద్మ జ్ఞాపకార్థం రూ.15,116లను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాత వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గాజుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తున్న స్థలం కొరత

- నిధులున్నా.. నిర్మాణానికి నోచుకోని గ్రామపంచాయతీ భవన నిర్మాణం
- కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి
- పట్టించుకోని ఉన్నతాధికారులు



పాఠశాలలో నిర్వహిస్తున్న కోటినాయక్‌తండా గ్రామపంచాయతీ కార్యాలయం

ఆత్మకూర్–ఎస్ : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 600జనాభా దాటిన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చింది. ఆయా గ్రామపంచాయతీల్లో ప్రజలకు సుపరిపాలన అందించడానికి అధికారులతో పాటు వసతులను సమకూరుస్తోంది. అందులో భాగంగా మండల పరిధిలోని కోటినాయక్‌తండా నూతన గ్రామపంచాయతీగా ఏర్పడింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీని పాఠశాలలో నిర్వహిస్తుండగా నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.20లక్షల నిధులు మంజూరు చేసింది.

నిధులు మంజూరై నాలుగునెలలు..

మండల పరిధిలోని కోటినాయక్‌తండా సూర్యాపేట–దంతాలపల్లి రహదారిని ఆనుకొని ఉండడంతో ఇక్కడ ఎకరం దాదాపు కోటి రూపాయలు దాటింది. కాగా ఈ గ్రామపంచాయతీ శివారులో పలు సర్వే నంబర్లలో దాదాపు 7ఎకరాలకు పైగానే ప్రభుత్వ భూమి ఉంది. అయితే తండాకు మంజూరైన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు గాను ప్రస్తుతం స్థలం దొరకని పరిస్థితి నెలకొంది. 10గుంటల భూమి ఉన్న గ్రామపంచాయతీ భవనానికి సరిపోతుంది. అయితే తండాలో భూమి విలువ కోట్లలో ఉండడంతో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం నుంచి కాపాడి గ్రామపంచాయతీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు పలువురు కోరుతున్నారు. నిధులు మంజూరై నాలుగు నెలలు అవుతున్నా రెవెన్యూ అధికారులు స్థల సేకరణ చేయకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయని పంచాయతీరాజ్ అధికారులు అంటున్నారు.

స్థలం లేక పనులు ప్రారంభం కాలేదు



తెలంగాణ ప్రభుత్వం కోటి నాయక్ తండాను నూతన గ్రామపంచాయతీగా మార్చడంతో పాటు గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20లక్షలు మంజూరయ్యాయి. నూతన భవన నిర్మాణానికి స్థలం లేక నిర్మాణానికి నోచుకోవడం లేదు. ప్రస్తుతం పాఠశాల భవనంలో అరకొర వసతులతో పంచాయతీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. నూతన భవనం నిర్మాణం చేపడితే బాగుంటుంది.

– మంగమ్మ, సర్పంచ్, కోటినాయక్‌తండా

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



మల్లికార్జున్‌ను సన్మానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో టీఎస్ఆర్టీసీలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన భయ్యా మల్లికార్జున్‌యాదవ్ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగవిరమణ పొందిన తర్వాత మరో జీవితం సిద్ధంగా ఉంటుందని అదే పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు వ్యాపకంలా మార్చుకోవాలన్నారు. అనంతరం మల్లికార్జున్ యాదవ్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ కోడి సైదులుయాదవ్, ప్రముఖ డాక్టర్ ఊర రామ్మూర్తియాదవ్, వీరబోయిన లింగయ్యయాదవ్, జనార్దన్, సైదులు, యాదగిరిరావు, శ్రీనివాస్‌రెడ్డి, రాము, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాల తనిఖీ

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని జి.తిర్మలగిరి గ్రామాల్లోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను మండల తహసీల్దార్ రంగారావు, సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహిస్తున్న గదులను, వసతి సదుపాయాలను పరిశీలించారు. వారి వెంట ఎస్ఐ విష్ణుమూర్తి, ఆర్ఐ రామారావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే లీకేజీలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



తిరుమలగిరి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి (తుంగతుర్తి) : కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ కుట్రలకు పాల్పడుతుందని, ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే ఆ పార్టీ నాయకులు లీకేజీలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రశ్నపత్రాల లీకేజీలలో బీజేపీ నాయకులకు సత్సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా బండి సంజయ్ వ్యవహరిస్తున్నారని అన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో నిజమైన కుట్రదారులను కఠినంగా శిక్షించాలని కోరారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 3వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రం ప్రభుత్వం రాకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.30వేల కోట్ల రుణాలు రాకుండా అడ్డుకుంటుందని, ఎరువులను సకాలంలో ఇవ్వడం లేదని, ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో వివక్ష చూపిస్తుందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ దాడులంటూ భయపెట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై తెలంగాణ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేకపోవడంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. కేటీఆర్, కవితను జైలుకు పంపిస్తామని కేంద్రం బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. పేపర్ లీకేజీలో ఉన్న వారంతా బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు, ఏబీవీపీలో పనిచేసిన వారిని కావాలని కుట్ర పూరితంగా ఇదంతా చేశారని అన్నారు. సమావేశంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, పట్టణ శాఖ అధ్యక్షులు తిరుమని యాదగిరి, శోభన్‌బాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొమ్మిడి సుధీర్‌రెడ్డి, సురుగురు శ్రీనివాస్, కందుకూరి లక్ష్మయ్య, గంగాధర్, వెంకటేశ్వర్లు, సుధీర్, భాస్కర్, మల్లేష్, ఉపేందర్, లక్ష్మయ్య, రాజు, రాము గౌడ్, సుధాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

తుంగతుర్తి నియోజకవర్గంలో రూ.2కోట్లతో గిరిజన భవనానికి నిధులు మంజూరు కావడం పట్ల గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను పూల మాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, కొమ్మినేని సతీష్, తిరుమని యాదగిరి, రవీందర్, యాకూబ్‌నాయక్, కిష్టునాయక్, దేవా, యాకూబ్, మహేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట : కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. గురువారం పట్టణంలోని 33వ వార్డు ఆనంద నిలయం ఎస్సీహాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యతో చాలామంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని, వైద్య పరీక్షలు జరిపించుకునే స్తోమత లేకపోవడంతో పాటు అవగాహన లేమితో కంటి చూపుకు దూరమవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొండపల్లి భద్రమ్మ, కమిషనర్ రామానుజులరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మీలా వంశీ, కొండపల్లి సాగర్‌రెడ్డి, మున్సిపల్ శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

పట్టణ అభివృద్ధికి మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. గురువారం పట్టణంలోని 27వ వార్డు ఎస్వీ ఇంజనీరింగ్ వెనుక భాగంలో రూ.20లక్షల వ్యయంతో నాలాలో పూడిక తీసే పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. రానున్న వర్షాకాలంలో నాలాలు పొంగిపొర్లకుండా ఉండేందుకు గాను పూడికతీత పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, జలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం

పెన్‌పహాడ్ : అంధత్వ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్యలు అన్నారు. గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకం రూపుదిద్దుకుంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, జడ వీరయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులను గుర్తించాలి



మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష

సూర్యాపేట రూరల్: రెండో విడత గొర్రెల పంపిణీకి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గొర్రెల పంపిణీ, హరితహారంపై అధికారులకు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. హరితహారంలో భాగంగా ఎస్సారెస్పీ, మూసీ కాలువలపై పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విశ్రాంతి తీసుకోవడానికి టెంట్లు, సకాలంలో మంచినీరు అందించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పరంకుశరావు, ఏపీఓ వెంకన్న, పశువైద్యాధికారి గోపి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి



పూజలు చేస్తున్న భక్తులు

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

అర్వపల్లి : మండల కేంద్రంలోని శ్రీయోగా షిరిడీ సాయిబాబా ఆలయంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పంచామృతాభిషేకం, అలంకరణ, అర్చనలు మధ్యాహ్న హారతి నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారి గుండా ఆంజనేయులు–హైమావతి, దాసరి ఊషయ్య–సునంద దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మందిర అర్చకుడు సాయిరాం, తరుణ్, సంతోష్‌రెడ్డి, జనార్దన్, సుధీర్‌రెడ్డి, వీరయ్య, భక్తులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు పరామర్శ

నాగారం : మండల కేంద్రానికి చెందిన బాలగాని నారాయణ, మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఆకుల సుభాష్ ఇటీవల కల్లు గీసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు గురువారం గాయపడిన ఇరువురు బాధితులను పరామర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో అంజిబాబు, భిక్షం, రేణుక, మురళీ, ఎల్లాగౌడ్, నాగయ్య పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



తిరుమలగిరిలో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న కడియం రామచంద్రయ్య



తుంగతుర్తిలో జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు మహేందర్

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీని కప్పిపుచ్చేందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని అన్నారు. ప్రపంచంలో నరేంద్రమోదీ నాయకత్వంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా బీజేపీ అవతరించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్‌రావు, బీజేపీ నాయకులు ఉప్పుల లింగయ్య, వడ్లకొండ శ్రీనివాస్, యాదగిరి, సైదులు, రఫీక్, కనకయ్య, ఎల్లయ్య, రవి, సుధాకర్, సాయికృష్ణ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైజంక్షన్‌లో బీజేపీ జెండాను ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కూర శంకర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగిళ్ల శంకర్, కీర్తి వెంకటేశ్వర్లు, మారపాక రాములు, వేముల సత్తయ్య, నాగయ్య, యువమోర్చ నాయకులు జిన్నె అశ్విన్, బుర్ర జనార్దన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం బీజేపీ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ఎక్స్‌రోడ్డులో బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు ఆలకుంట్ల బాలకృష్ణ, ఆసంతుల సోమేష్‌గౌడ్, కామిరెల్లి, వెంకన్న పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, అధికార ప్రతినిధులు వై.ధీన్‌దయాళ్, ఎం.యాదగిరి, యాకవరెడ్డి, మూల వెంకట్‌రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, శోభారాణి, సోమిరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్–ఎస్ : మండల వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని శక్తికేంద్రం ఇన్‌చార్జ్‌లు పార్టీ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు ఉన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెన్‌పహాడ్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పోకల వెంకటేశ్వర్లు, రాపర్తి వెంకన్నగౌడ్, తాళ్లపల్లి మధు, మామిడి శ్రీనివాస్, శెనగాని సతీష్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, బాషా పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మారగాని ముత్తయ్య, వెంకటేశ్వర్లు, కొత్తపల్లి అనంతరెడ్డి, యాస శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, రాము, ఉప్పలయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వల్లపు అశోక్, బండి మహేష్, విక్రమాచారి, రాము, సైదులు, సత్యనారాయణ, రమేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గొంతులను అణచివేస్తున్నారు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : అన్యాయం జరిగితే ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతులను అక్రమ కేసులు పెట్టి అణచి వేసే కుట్రను అధికార పార్టీ చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నీళ్లు నిధులు నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణలో కేవలం ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు మాత్రమే పదవులు వచ్చాయన్నారు.



నాగారంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



అర్వపల్లిలో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ కన్వీనర్ రవికుమార్



ఆత్మకూర్–ఎస్ : ఏపూరులో బీజేపీ జెండా ఎగురవేస్తున్న నవిలె లింగరాజు



పెన్‌పహాడ్ : జెండా ఎగురవేస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు

వైభవంగా శ్రీచందూలాల్ స్వామి జాతర



పూలతో అలంకరించిన శ్రీచందూలాల్ స్వామి

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని పాండ్యానాయక్‌తండా గ్రామంలో గురువారం గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ చందూలాల్ స్వామి జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుమారు 150సంవత్సరాల చరిత్ర గల ఈ జాతరను ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈ సందర్భంగా స్వామి వారికి నైవేధ్యం వండి గ్రామంలో ఊరెగింపుగా తీసుకువచ్చి గుడి చుట్టూ మూడు ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సమర్పించారు. తమ ఇష్టదైవానికి కోళ్లు యాటపోతులు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చిన భక్తులు దుకాణాల వద్ద సందడి చేశారు. ఆలయ పరిసరాల్లో ఉన్న చెట్లపై తెనెతుట్టెలు ఉండటంతో పోగకు లేచి భక్తులపై దాడిచేశాయి. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. కార్యక్రమలంలో గ్రామసర్పంచ్ ధరావత్ భిక్షంనాయక్, ఎంపీటీసీ ధరావత్ సుశీల సాగర్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



ముస్లిం మతపెద్దలతో మాట్లాడుతున్న తహసీల్దార్ రాంప్రసాద్

తుంగతుర్తి : ముస్లింలు రంజాన్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తహసీల్దార్ రాంప్రసాద్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలోని ముస్లింలకు 1500జతల రంజాన్ తోఫా (గిఫ్ట్)లను అందిస్తుందని అన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందును ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మమ్మద్‌అలీ, ముస్లిం మతగురువు అబ్దుల్‌అహద్, మజీద్, సైదా, బాబాషర్ఫోద్దీన్, ఆయా మండలాల ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

సూర్యాపేట : మున్సిపల్ నర్సరీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురూజీ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారం మరువలేనిదని అన్నారు. కనీసం రూ.15వేలు వేతనం పెంచాలని, కాంట్రాక్ట్ పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, బ్యాంకు అకౌంట్ ద్వారా వేతనం ఇవ్వాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో నర్సరీ కార్మికులు ఉమా, రేణుక, సుధ, నవీన్, శ్రీకాంత్, శివ, అనిల్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

నాగారం : మండలంలో అకాలంగా కురిసిన వర్షానికి, ఈదురుగాలులకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భారీగా వీచిన ఈదురుగాలులకు వరి పంటలు నేలకొరిగాయని, మిర్చి, మామిడి, నిమ్మ తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వరిపంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు, మామిడి రైతులకు ఎకరాకు రూ.2లక్షలు, మిర్చికి రూ.2లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బయ్యం లింగయ్య, యానాల సుధాకర్‌రెడ్డి, సంపెట కృష్ణమూర్తి, బడేమియా, వీరయ్య, ఉప్పులయ్య, గణేష్, రైతులు తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీసుదర్శన సహిత లక్ష్మీనర్సింహ హోమం



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

చివ్వెంల : మండల పరిధిలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలిసిన శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో గురువారం చైత్రమాస పౌర్ణమి సందర్భంగా శ్రీ సుదర్శన సహిత లక్ష్మీనర్సింహ హోమం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అగ్నిహోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.